**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది : 29 ఏప్రిల్, 2020.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : కరోనా వైరస్ నేపథ్యంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో పనిచేస్తున్న ఎం.ఎల్.ఎస్ పాయింట్స్ హమాలీలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బీమా సౌకర్యాన్ని వర్తింపజేయాలని కోరుతూ...**

**ఆర్యా!**

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ పరిధిలో ఎం.ఎల్.ఎస్. పాయింట్లలో సుమారు 5 వేల మంది హమాలీ కార్మికులు పనిచేస్తున్నారు. ప్రస్తుతం కరోనా మహమ్మారి ప్రమాదంలో అత్యవసర సేవల క్రింద రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న బియ్యం, కందిపప్పు ఇతర సరుకులను ఈ హమాలీ కార్మికులే గోదాముల నుండి గ్రామాలు, పట్టణాలలోని డీలర్లకు చేరవేస్తున్నారు. రెడ్‌జోన్ ఏరియాలకు కూడా వెళ్ళి సరుకు దిగుమతి చేస్తున్నారు. ఎగుమతి, దిగుమతి పనులు నిర్వహించే సందర్భంలో ఈ హమాలీలకు కూడా కరోనా వ్యాధి సోకే ప్రమాదం ఉన్నది.

కావున తమరు తక్షణం జోక్యం చేసుకొని హమాలీ కార్మికులకు రక్షణ పరికరాలు అందించడం, అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 50 లక్షలు బీమా పథకాన్ని సివిల్ సప్లయిస్ హమాలీలకు కూడా వర్తింపచేసే విధంగా తగు ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా కోరుతున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి